క్లుప్తంగా

పోస్ట్ డాక్టరల్ ఫెల్లోగా స్వామి



కేయూ క్యాంపస్: ప్రతిష్ఠాత్మకమైన ఐసీఎస్ఎస్ఆర్ పోస్ట్ డాక్టరల్ ఫెల్లోగా కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధకుడు బానోతు స్వామి ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన ఆ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఏటూరి జ్యోతి పర్యవేక్షణలో పరిశోధన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డాక్టరేట్ కూడా అందుకున్నారు. గిరిజన సాహిత్యం గురించి అనేక జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు 20కిపైగా ప్రచురించారు. ఈమేరకు బానోతు స్వామిని కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, తదితరులు శుక్రవారం అభినందించారు.

డ్రగ్ ఫ్రీ యూనివర్సిటీని చేద్దాం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీని డ్రగ్ ఫ్రీ యూనివర్సిటీగా చేద్దామని వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూ జాతీయ సేవాపథకం, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ సంయుక్తంగా రూపొందించిన డ్రగ్ ఫ్రీ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ సంచాలకులు నిరంజన్, శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాధిక, శ్రీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలకు దినకర



రామన్నపేట: ఈనెల 30న హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ షూటింగ్ రేంజ్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ –17 షూటింగ్ పోటీలకు నగరంలోని లాల్ బహదూర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న జేవీఆర్‌హెచ్ దినకర్‌రావు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్‌రావు తెలిపారు. ఈమేరకు ఆయనను ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల చైర్మన్ భాగ్యనారాయణ, సెక్రటరీ, కరస్పాండెంట్ ఎన్.వినయ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్, గేమ్స్ కమిటీ సభ్యులు మధుకర్‌రావు, రాఘవేందర్ రెడ్డి, కొత్తపల్లి సుధాకర్, సుచిత్ర, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

నేడు నగరానికి హైకోర్టు న్యాయమూర్తి నగేశ్ రాక

హన్మకొండ: తెలంగాణ హైకోర్టు జస్టిస్ నగేశ్ భీమపాక ఈనెల 30న హనుమకొండకు రానున్నారు. హనుమకొండ నక్కలగుట్ట హరిత కాకతీయ హోటల్‌లో జరగనున్న ఇండియన్ అసోసియేషన్ లాయర్స్ రెండో మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొంటారని సభల ఆహ్వాన కమిటీ చైర్మన్ జనార్దన్ తెలిపారు.

నేడు, రేపు ప్లాటినం జూబ్లీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వరంగల్ చౌరస్తా: వరంగల్ అబ్బనికుంట ప్లాటినం జూబ్లీ హైస్కూల్ స్థాపించి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 1న ప్లాటినం జూబ్లీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు శివపార్వతుల కల్యాణం

నయీంనగర్: హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో శివపార్వతుల కల్యాణ కార్తీక దీపోత్సవాన్ని శనివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు ఆలయ పండితుడు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపారాధనకు కావాల్సిన పూజా సామగ్రిని ఉచితంగా అందజేయనున్నామని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు ప్రభుత్వ పాఠశాలల బంద్‌కు పిలుపు



విద్యారణ్యపురి: విద్యార్థుల ప్రాణాలు పోతున్నా సీఎం, అధికారులు పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆరోపించారు. హనుమకొండలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కావ్య, ఆయా విద్యార్థి సంఘాల బాధ్యులు స్టాలిన్, వినయ్, అరుణ్, బాలకృష్ణ, వంశీ, పవన్, వినయ్, కల్యాణ్, జస్వంత్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీబీసీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని సెంటినరీ బాప్టిస్టు చర్చిలో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని చర్చి స్థలాల పరిరక్షణ, కబ్జాలు కాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్రైస్తవ మత బోధకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తాగునీరు వృథా

● 46వ డివిజన్‌లో పైపులైన్ లీకేజీ

మడికొండ: మడికొండ 46వ డివిజన్‌లోని ఖండాల దాబా ఎదుట పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. పది రోజులవుతున్నా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ లీకేజీతో సరిపడా నీరు రావడం లేదని వాపోతున్నారు. మెయిన్ పైపులైన్ కావడంతో గంటల తరబడి తాగునీరు రోడ్డుపై వృథాగా పోతోందని ప్రజలు చెబుతున్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



పైపులైన్ లీకేజీతో రోడ్డుపై పారుతున్న తాగునీరు

‘జమిలి’లో కాంగ్రెస్ ఖేల్ ఖతం



మాట్లాడుతున్న ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



దీక్షా దివస్‌లో బీఆర్ఎస్వీ నాయకులు

● దీక్షా దివస్‌లో మాజీ మంత్రి దయాకర్‌రావు



ఖిలా వరంగల్: దేశవ్యాప్తంగా రానున్న జమిలి ఎన్నికల్లో కాంగ్రెస్ ఖేల్ ఖతమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కార్యకర్తలకు గులాబీ జెండా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వరంగల్ ఉర్సుగుట్ట జంక్షన్‌లోని నాని గార్డెన్‌లో శుక్రవారం దీక్షా దివస్ నిర్వహించారు. ముందుగా అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29న తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ చావు అంచుల వరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని స్పష్టం చేశారు. డిసెంబర్ 7న తెలంగాణ ప్రకటన వెలువడాల్సి ఉండగా.. సోనియాగాంధీ పుట్టిన రోజు గుర్తుగా రెండు రోజులు ఆలస్యంగా ప్రకటించారని ఆరోపించారు.

కేసీఆర్ ఉద్యమ దళపతి : ముత్తిరెడ్డి

దీక్షా దివస్ జిల్లా ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ఉద్యమ దళపతి అని, నవంబర్ 29 మర్చిపోని రోజు అని, బంగారు తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష కోసం కేసీఆర్ చేపట్టిన దీక్ష 15 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మరుపల్లి రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల దీక్షా దివస్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన దూరవిద్య కేంద్రం ఆవరణలో శుక్రవారం దీక్షా దివస్ చేశారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు దీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన దీక్షను గుర్తుచేశారు. వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, కేయూ పూర్వ విద్యార్థి నాయకుడు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 2009, నవంబర్ 17న అధికారికంగా 12 విద్యార్థి సంఘాలతో రాష్ట్రంలో మొట్టమొదటగా కేయూ విద్యార్థి జేఏసీ ఏర్పాటు అయిందని గుర్తుచేశారు. దీక్షా దివస్‌లో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్, ఉపాధ్యక్షుడు శరత్‌చంద్ర, బాధ్యులు మనోజ్, సంగని సూర్యకిరణ్, లంక రాజ్‌గోపాల్, రాకేష్‌యాదవ్, సుమన్, వీరస్వామి, రాము, వస్తం అనిల్, స్నేహిత్, ప్రకాశ్, విక్రమ్, పవన్, రాజేష్, ముదుసారి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు. కాగా, దీక్షను కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు విరమింపజేశారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో బధిర విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

హన్మకొండ అర్బన్: ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల రాష్ట్రస్థాయి పోటీల్లో నగరంలోని శ్రీవెంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మీనర్సమ్మ తెలిపారు. క్యారమ్స్ జూనియర్ విభాగంలో కె.స్రవంతి మొదటి బహుమతి, రన్నింగ్ జూనియర్స్ విభాగంలో పి.కల్పన రెండవ బహుమతి, అక్షిత మూడవ బహుమతి, షాట్‌పుట్ జూనియర్స్ విభాగంలో జె.అరవింత్ మొదటి బహుమతి, ఎం.రేవంత్ రెండవ బహుమతి, అక్షయ మూడవ బహుమతి సాధించినట్లు వివరించారు. ఈమేరకు పతకాలు సాధించిన విద్యార్థులు, పీఈటీ జ్యోత్స్నను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయుడు తిరుపతిరావు, బోధనేతర సిబ్బంది చరణ్‌సింగ్, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

సమస్యల వలయంలో విద్యా నిలయాలు

● డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్

హన్మకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు అనేక సమస్యల వలయంలో చిక్కుకున్నాయని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్, జెడ్పీఎస్ఎస్ స్కూల్, బాలసముద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని డీబీఎఫ్ నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలపై వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్, డీబీఎఫ్ నాయకులు రాజు, మల్లేశం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



లష్కర్ బజార్‌లోని పాఠశాలను పరిశీలిస్తున్న డీబీఎఫ్ ప్రతినిధులు

వైద్య విద్యార్థికి ‘వ్యాక్’ ఆర్థిక సాయం



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న వెంకటరమణ

దేశాయిపేట: నగరంలోని 13వ డివిజన్ దేశాయిపేటకు చెందిన జన్ను సబితకు ఇటీవల ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. ఫీజులు కట్టేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈక్రమంలో వ్యాక్ ఫౌండేషన్ నుంచి రూ.10వేల ఆర్థిక సాయాన్ని బీజేపీ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 700లకు పైగా కుటుంబాలకు నెలకు 10కిలోల చొప్పున బియ్యం అందిస్తున్నట్లు వివరించారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబిత తండ్రి జన్ను సత్యరాజ్, బీజేపీ 13వ అధ్యక్షుడు జున్ను సుబ్రహ్మణ్యం, ముంద్రాతి వెంకటేశ్వర్లు, మల్లికార్జున, దామెర సదానందం, క్రాంతి, అపురూప రజనీష్ నేత పాల్గొన్నారు.

65శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ప్రకటించాలి

విద్యారణ్యపురి: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 65శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఎస్టీయూ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ఎస్టీయూ జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ప్రభుత్వం విడుదల చేయాలని సూచించారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికి స్థానికత కల్పించాలని కోరారు. స్పౌజ్, మ్యూచ్‌వల్ బదిలీలను చేపట్టాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కామ గోని రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రాంబాబు, బాధ్యులు భీమనాధుని రవి, రమేష్, సుధాకర్‌రెడ్డి, మధులిమాయే, నాగరాజు, నర్సింహయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సదయ్య

ఉమ్మడి పోరాటాల ఫలితమే కోచ్ ఫ్యాక్టరీ



కాజీపేట: అన్ని రాజకీయ పక్షాల ఉమ్మడి పోరాటాల ఫలితంగానే కేంద్రం దిగొచ్చి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.చుక్కయ్య అన్నారు. కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీలో శుక్రవారం సీపీఎం మండల మహాసభ నిర్వహించారు. మహాసభకు సునీత యాదవ్ అధ్యక్షత వహించగా ఓరుగంటి సాంబయ్య, బొట్టు రాజేష్, జక్కుల సునీత, రాధిక, రేఖ, సాంబయ్య, శంకర్, రాజమణి పాల్గొన్నారు.

ఉత్తమ పరిశోధనలతోనే వర్సిటీ ప్రతిష్ట



కేయూ క్యాంపస్: ఉత్తమ పరిశోధనలతోనే యూనివర్సిటీ ప్రతిష్ఠ ఆధారపడి ఉంటుందని కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీలో బయో టెక్నాలజీ విభాగం అధ్యాపకులు రూపొందించిన బీఎస్సీ తెలుగు అకాడమీ డిగ్రీ పుస్తకాలను వీసీ, ప్రొఫెసర్లు శుక్రవారం ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, బయో టెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ శాస్త్రి, మైక్రో బయాలజీ విభాగం అధిపతి డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాధిక, విశ్రాంత ఆచార్యులు ఎస్.వీరస్వామి, సదానందం పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమ తొలి అమరుడిని ప్రభుత్వమే నిర్ణయించాలి



కాజీపేట అర్బన్: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి లేకా పోలీస్ కిష్టయ్యా అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలని మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషన్ అసోసియేషన్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. హనుమకొండలోని మెపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2009లో ప్రారంభమైన మలిదశ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. డిసెంబర్ 1న పోలీస్ కిష్టయ్య వర్ధంతిని సంఘాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రామకృష్ణ, చిరంజీవి, వెంకటేశ్వర్లు, శివ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కృషి ఫలితమే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట: సీఎం రేవంత్‌రెడ్డి కృషి ఫలితంగానే కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు వైపు అడుగులు పడుతున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో నక్షత్ర ఇందిరా మహిళా శక్తి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. నగర కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, మాజీ కార్పొరేటర్ జక్కుల రమ, అబుబక్కర్, కాంగ్రెస్ నాయకులు అంకూస్, తహసీల్దార్ బావుసింగ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ఎజెండా

హన్మకొండ చౌరస్తా: నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వసతుల కల్పన, అభివృద్ధే తన ప్రధాన ఎజెండా అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని 10వ డివిజన్‌లోని కాపువాడలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్డు పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు.



కాజీపేట: మహిళా క్యాంటీన్ ప్రారంభంలో ఎమ్మెల్యే

శ్మశాన వాటిక ప్రారంభం

హన్మకొండ అర్బన్: వడ్డేపల్లిలో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన శ్మశాన వాటికను ఎమ్మెల్యే నాయిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో వడ్డేపల్లిలో స్థానికుల సౌకర్యార్థం దవాఖాన నిర్మించనున్నట్లు తెలిపారు.

కోచ్ ఫ్యాక్టరీపై కాంగ్రెస్‌కు మాట్లాడే అర్హత లేదు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రావు

కాజీపేట: రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశంపై మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజేశ్వర్ రావు విమర్శించారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసిందని వివరించారు. సమావేశంలో మాజీ ఎంపీ డాక్టర్ సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు అరూరి రమేష్, మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, నార్లగిరి రామలింగం, మేకల కేదారి యాదవ్ పాల్గొన్నారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై హర్షం

మడికొండ: కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు, మాజీ మేయర్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, వన్నాల శ్రీరాములు, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్, నాయకులు పొనగోటి వెంకట్‌రావు, గడ్డం మహేందర్, నార్లగిరి రామలింగం, జలగం రంజిత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

త్వరలోనే డంపింగ్ యార్డు తొలగింపు

● వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

మడికొండ: మడికొండతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాన సమస్య అయిన డంపింగ్ యార్డును త్వరలోనే అక్కడి నుంచి తొలగిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కర్సన్ నాగరాజు హామీ ఇచ్చారు. 64వ డివిజన్‌లో రూ.37.50 లక్షల వ్యయంతో పోచమ్మ గుడి నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు, సైడ్ డ్రెయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డు సమస్యను గత ఎమ్మెల్యే పట్టించుకోలేదని విమర్శించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, కాంగ్రెస్ కాజీపేట మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, గుర్రం జ్యోతి అమర్‌నాథ్, రజిని, గంగుల శ్రీనివాసురెడ్డి, వెంకటరమణగౌడ్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, పైడిపాల రఘుచందర్, కుర్ల మోహన్, బైరి లింగమూర్తి, బిల్ల రవీందర్, మోహన్, పల్లపు రాజేందర్, దువ్వ విజయ్, కుమారస్వామి బైరి కొంరయ్య, బోగి లింగమూర్తి, లింగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

సంక్షిప్తంగా

మహనీయుల స్ఫూర్తి ఆదర్శం

విద్యారణ్యపురి: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మహనీయుల జీవితాలను చదివి స్ఫూర్తిని పొందాలని మోటివేషనల్ స్పీకర్ సీడబ్ల్యూసీ సభ్యుడు దామోదర్ సూచించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో విద్యార్థులకు సంస్కార వికాస శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ థామస్ ఎడిసన్, ఐన్‌స్టీన్ వంటి శాస్త్రవేత్తలు, అంబేడ్కర్, పూలే వంటి మహానుభావులు వారు చేరుకున్న అత్యున్నత స్థితికి వారి పేదరికం అడ్డుకాలేదని గుర్తుచేశారు. సమావేశంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగేందర్ అధ్యక్షత వహించగా మార్క రవీందర్‌గౌడ్, మలహాల్‌రావు, గంగారపు యాదగిరి, రాజమౌళి, హెచ్‌ఎం జగన్ పాల్గొన్నారు.

వరంగల్ –1 డిపోలో కార్తీక వనభోజనాలు

హన్మకొండ: హనుమకొండ ఆర్టీసీ వరంగల్ –1 డిపోలో అధికారులు, ఉద్యోగులు ఉల్లాసంగా.. ఉత్సాహంగా, ఆటపాటల మధ్య కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఆర్టీసీ వరంగల్ ఆర్‌ఎం డి.విజయభాను బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పనిఒత్తిడిలో ఉండే ఉద్యోగుల మానసిక ఒత్తిడిని దూరం చేయడానికి యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం కేశరాజు భానుకిరణ్, పర్సనల్ ఆఫీసర్ అర్పిత, వరంగల్ –1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్‌సింగ్, ఈఈ భాస్కర్, మెడికల్ ఆఫీసర్ కీర్తి పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనలపై నిరసన

విద్యారణ్యపురి: హాస్టళ్లు, గురుకుల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనపై స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద రోడ్డుపై శుక్రవారం నిరసన తెలిపారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో గురుకులాల్లోని విద్యార్థులు మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ఫుడ్ పాయిజన్‌తో చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వాపోయారు. కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జ్ అభిషేక్, బాధ్యులు రాజేంద్రప్రసాద్, ఒంటేరు చక్రి, శివకుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

వరంగల్: మాలలపై జరుగుతున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించనున్న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రేటర్ వరంగల్ కన్వీనర్ పనికల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద ముదుసు నరసింహ ఆధ్వర్యంలో సింహగర్జన వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రేటర్ వరంగల్ కోఆర్డినేటర్ పొన్నగంటి లక్ష్మీనారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో సోషల్ వీక్

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ 6వ డివిజన్ కిషన్‌పుర శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం సోషల్ వీక్ కార్యక్రమం నిర్వహించారు. చిత్రలేఖనం, ఆహారం, డాన్స్ వివిధ రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి అక్కడి విశేషాలను విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సీమ, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్‌రెడ్డి, కోఆర్డినేటర్ సరిత, ఇన్‌చార్జ్ ప్రణీత పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

వరంగల్: కాశిబుగ్గలోని సీతారామాంజనేయ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. శుక్రవారం ఉదయం అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం, పడిపూజ నిర్వహించారు. ఈనెల 29నుంచి 41 రోజులపాటు అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. ఆలయ అధ్యక్షుడు కూచన ఏకాంబరం, శ్రీధర్, రాజేందర్, కోశాధికారి వెంకటనారాయణ, ఆలయ అర్చకులు మధుసూదనచార్యులు, గురుస్వామి శ్రీకాంతాచారి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోదండరాం పరామర్శ

హసన్‌పర్తి: కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిళి వెంకట్రామ్ నర్సింహరెడ్డిని ఎమ్మెల్సీ కోదండరాం పరామర్శించారు. వెంకట్రామ్ నర్సింహరెడ్డి తల్లి సౌదామిని ఇటీవల మృతి చెందారు. ఈమేరకు మృతురాలి చిత్రపటానికి కోదండరాం పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ వెంట ప్రొఫెసర్ వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ మేడిపల్లి మదన్‌గౌడ్, జీవన్‌రెడ్డి, శ్రీరాములు, జోరుక పూల, మాజీ వైస్‌ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సప్త నది జలాలతో అభిషేకం

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో స్వామివారికి సప్తనది జలాలతో శుక్రవారం అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన నది జలాలను సహస్ర ధారాలతో ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయిన వోలు రాధాకృష్ణ శర్మ పర్యవేక్షణలో అర్చకులు అభిషేకాలు జరిపించారు. కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఆలయ ఇన్‌చార్జ్ గంగుల రాజిరెడ్డి, వెంకటేశ్వర్లు శర్మ, సాయికృష్ణ శర్మ పాల్గొన్నారు.

ఉద్యమానికి తీరని లోటు

న్యూశాయంపేట: సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రసాద్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఎల్లేష్, స్టాలిన్, సంతోష్, రమాదేవి, సదానందం, రాజు, శంకర్‌నాయక్, తిరుపతి, రాములు, లలిత, రాజేందర్, రామమూర్తి, రమాదేవి, స్వరూప, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఓదార్పు

హసన్‌పర్తి: ఎల్లాపురానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వెలిశోజు సాంబయ్య కుటుంబాన్ని స్థానిక కార్పొరేటర్ గుగులోతు దివ్యారాణి, మాజీ కార్పొరేటర్ రాజు నాయక్ పరామర్శించారు. కార్పొరేటర్ వెంట మాజీ సర్పంచ్ రామకృష్ణ, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దోమ శ్రీనివాస్, విద్యాసాగర్‌రెడ్డి ఉన్నారు.

సఖి సేవలను వినియోగించుకోవాలి

విద్యారణ్యపురి: సఖి సెంటర్ సేవలను మహిళలు వినియోగించుకోవాలని డీడబ్ల్యూఓ జయంతి కోరారు. మహిళలపై హింస వ్యతిరేక రోజును పురస్కరించుకొని హనుమకొండలోని యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సఖి అడ్మినిస్ట్రేటర్ హైమావతి, కళాశాల ప్రిన్సిపాల్ మధుశ్రీ, కవిత, కల్యాణి, కౌన్సిలర్ పావని, కేస్ వర్కర్ వినీల, హరిత పాల్గొన్నారు.

కార్తీక మాస ప్రత్యేక పూజలు

మడికొండ: మాస శివరాత్రిని పురస్కరించుకొని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా జడ్జి రమేష్‌బాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, చైర్మన్ రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యులు, సత్యనారాయణ శర్మ, మణిశర్మ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ శివాలయంలో మహా శివలింగార్చన

వరంగల్: కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో మహా శివలింగార్చన వైభవంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ పూర్వ సభ్యులు నాగమళ్ల ఓంకారేశ్వర్, కుంటపెల్లి ఉమాశంకర్, గోపాల రమణి, ఓరుగంటి కొమురయ్య, బొమ్మగాని కృష్ణమూర్తి, బండారి భాస్కర్, ఉప్పుల రవికుమార్, పాశికంటి రమేష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భక్తులు బారులుదీరారు. కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి చంద్రమోహన్, భక్తులు చకిలం రాజేశ్వర్‌రావు, గొరిశెట్టి కృష్ణమూర్తి, బుచ్చన్న, పాపిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో దీపాలంకరణ పూజలు

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలోని భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి దీపాలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు రఘురామచార్యుల ఆధ్వర్యంలో మహిళలు ఆలయ పరిసర ప్రాంతాల్లో దీపాలు వెలిగించారు.

PUBLIC NOTICE

The General Public are hereby put on the general notice that, my client **Sri Budhineni Ravinder Rao, S/o. Sri Venkateshwar Rao Age: 61 Yrs., Occu: Business, R/o. Fort Road, Warangal,** I issue the following notice to the General Public that, he has lost his Original Sale deed vide document No: 827 of 1979 on 22-08-2024 containing the schedule property, which is purchased from the previous owner. Therefore, if any one traced out such original registered sale deed, they can handover the said original sale deed and whoever has got any objection over the schedule of the property, they can file their objection with documentary evidence within the period of 7 days from this publication to the under singed, failing which the matter will be proceed according to law.

SCHEDULE OF THE PROPERTY : Sy. No. 1055 (part) measuring Ac. 03.00, situated at Madikonda Village, Kazipet Mandal, Hanamkonda District, bounded with the following **Boundaries: East:** Land of Vaskula Venkataiah, **West:** Road, **North:** Land of Sanjeeva Reddy, **South:** Land of Vaskula Venkataiah.

Sd/- **V. SRINIVAS REDDY**
Advocate
H.No. 1-7-1256, Road No. 8, Advocates Colony,
Date: 30-11-2024. Hanamkonda, Cell: 7674093249